

# చైతన్యరథం


సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





Voice of the leader

టీడీపి మాజీ ఎంపి కైకాల సత్యనారాయణ గారి మరణం విచారకరం. ఎన్‌టీఆర్ గారితో వారికి ఉన్న అనుబంధం సొంత అన్నదమ్ముల బంధం కన్నా ఎక్కువ.



వాతావరణం
31° ⌄24°-32°
గాలిలో తేమ 86%
పొడిగానే ఉంటుంది
ఆది 30° | సోమ 32° | మంగళ 31°

**FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH**



> "ప్రజల ఉత్సాహం చూస్తుంటే నా బాధ్యత ఇంకా పెరిగింది. మీ మనవళ్ళు, మనవరాళ్లు కోసం కూడా పనిచేస్తా. సంక్షేమ కార్యక్రమాలను మరింత మెరుగ్గా అమలుపరుస్తా. ఈ ప్రజాస్పందనే వచ్చే ఎన్నికల్లో ప్రజా విజయానికి నాంది - చంద్రబాబునాయుడు

# భూస్థాపితం చేస్తా

## బొబ్బిలిలో వైసిపిపై 'చంద్ర' శపథం

ఉత్తరాంధ్ర సంపదను దోచుకుంటున్న నాయకుల గుండెల్లో నిద్రపోతా. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వైసీపీ పార్టీని భూస్థాపితం చేసేవరకు విశ్రమించను అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు శపథం చేశారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి బొబ్బిలిలో జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు. పార్టీ ఆవిర్భావం తర్వాత ఇంతకు ముందెన్నడూ లేని రీతిలో ప్రజావెల్లువ ఉప్పొంగింది. రాజాం నుంచి బొబ్బిలి వరకూ రహదారులన్నీ ఇసుక వేస్తే రాలనంతగా కిక్కిరిసిపోయాయి.

చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాష్ట్రంలో ఎవ్వరూ సంతోషంగా లేరన్నారు. తన రాజకీయ అనుభవం అంత వయసు లేని జగన్ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారని విమర్శించారు. కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని వ్యక్తి మూడు రాజధానులు కడతానని ప్రజలను మభ్యపెడుతున్నారని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలోని సంపదను దోచుకునేందుకు మూడు రాజధానుల నాటకానికి తెరతీశారన్నారు. దీనివల్ల అమరావతిలో మూడులక్షల కోట్ల సంపద ఆవిరైపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి అమరావతి ఒక్కటే రాజధానిగా ఉంటుందని, విశాఖను ఆర్థికంగా, సాంకేతికంగా, పర్యాటకంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేయటం టీడీపి లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. తాను సైబరాబాద్‌ను అభివృద్ధి చేసిన కారణంగా ప్రస్తుతం తెలంగాణలో ఐటీ ఆదాయం రూ.1.89 కోట్లుగా వుంటే ఆంధ్రప్రదేశ్‌లో కేవలం వెయ్యికోట్లు మాత్రమేనని చెప్పారు. వెనుకబడిన వర్గాలు అధికంగా వుండే ఉత్తరాంధ్రలో ఏ 2 పెత్తనం ఏమిటని చంద్రబాబు ప్రశ్నించారు. సామాజిక న్యాయానికి కట్టుబడటమే గాక, ఆచరణాత్మకంగా చూపింది టిడిపియేనని వెల్లడించారు. కేంద్రం, రాష్ట్ర, స్థానిక సంస్థలు మూడూ ప్రాధాన్యత కలిగి ఉంటాయన్నారు. సర్పంచ్ లకు నిధులు, విధులు లేకుండా చేసి రాజ్యాంగ పరంగా సంక్రమించిన హక్కులను దూరం చేశారని ఆరోపించారు.

LISTEN WATCH

**అభిప్రాయం**

కాపు రిజర్వేషన్ అమలులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని భావిస్తున్నారా



| లేదు | అవును | చెప్పలేం |
|---|---|---|
| 92% | 3% | 5% |

రేపటి ప్రశ్న : మాచర్ల ఘటన విషయంలో ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని భావిస్తున్నారా?

కొత్త సొబగులతో **చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

**చైతన్య దీపిక**



అతను కిందనున్నాడు అనుకోవడం నీ భ్రమ, అతను అభివృద్ధిని చూస్తున్నాడు!

# రైతులపై రుణభారంలో ఏపీ టాప్

దేశంలో రైతుల రుణభారంలో ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. సగటున ప్రతి రైతు కుటుంబంపై రూ. 2,45,554 అప్పు ఉంది. దేశంలో రైతుల అప్పులపై పార్లమెంట్ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. అదే తెలంగాణాలో ప్రతి రైతు కుటుంబంపై రూ. 1,52,113 రుణ భారం ఉంది. అతి పెద్ద రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర సహా అనేక రాష్ట్రాల్లో తక్కువ మొత్తంలో రైతుల మీద అప్పులు ఉన్నాయి. రాజ్యసభలో టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ప్రశ్నకు రైల్వే ప్రాజెక్ట్‌లపై కేంద్ర రైల్వే శాఖ క్లారిటీ ఇచ్చింది. ఏపీ తీరు వల్లే కోటిపల్లి-నర్సాపూర్ న్యూలైన్(57.21 కిలోమీటర్లు) ప్రాజెక్టు ఆగిపోయిందని కేంద్రం స్పష్టం చేసింది. ప్రాజెక్ట్‌లో తన వాటాగా చెల్లించాల్సిన వాటాను ఏపీ ప్రభుత్వం ఇవ్వడం లేదని తేల్చి చెప్పింది.

దక్షిణ కోస్తా పేజీ 5



రాక్షస పాలనకు స్వస్తి చెప్పాలి: పాతం

ప్రజావాణి పేజీ 9



జగన్ పాలనంటే హామీలిచ్చి మర్చిపోవడం: లోకేశ్

పేజీ 14



పోలీస్ అసోసియేషన్‌పై వర్ల ఆగ్రహం

ప్రత్యేకం పేజీ 15,16,17



చంద్రబాబు ఉత్తరాంధ్ర పర్యటన విశేషాలు

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసీపీ అధికారంలోకి వస్తే ఆరు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన జగన్, ఈ మూడున్నరేళ్లలో ఏం చేశాడో అందరికీ తెలుసు. అస్తవ్యస్త పాలనతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది.

- పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే



మంచిరోజులెప్పుడు

ఇదేం పాలన

## ఒక్క ఛాన్స్ అంటూ జగన్ రాష్ట్రాన్ని సర్వనాశం చేశాడు

పాడేరు నియోజకవర్గం జీకే వీధి మండలం దారకొండ గ్రామంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జరిగింది. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఒక్కచాన్స్ అంటూ వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, కక్ష పూరిత రాజకీయాలు చేయడమే పనిగా పాలిస్తున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే టీడీపీ అధికారంలో రావాలన్నారు.

ఆనందం

## చంద్రబాబుకు మాజీమంత్రి కిడారి ఘన స్వాగతం

ఉత్తరంధ్ర పర్యటనలో భాగంగా విశాఖపట్నం విమానాశ్రయం చేరుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మాజీమంత్రి వెంట పాంగి పాండురంగ స్వామి బాకూరు. వెంకటరమణ ఉన్నారు.

మర్యాద

## చంద్రబాబుకు సంధ్యారాణి, జగదీశ్వరి స్వాగతం

విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చారు. ఆయనకు మాజీ ఎమ్మెల్సీ సంధ్యారాణితో పాటు తెలుగుదేశం పార్టీ కురుపాం నియోజకవర్గ ఇంచార్జ్ తోయక జగదీశ్వరి ఘన స్వాగతం పలికారు. చంద్రబాబుతో పాటు రాజాం బహిరంగ సభలో సంధ్యారాణి, జగదీశ్వరి పాల్గొన్నారు.



# వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలి

- గిరిజన ప్రాంతాల్లో అడుగడుగునా సమస్యలే
- పాడేరు టిడిపి ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి

జగన్మోహన్ రెడ్డి పాలన అవినీతి మయంగా ఉందని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి విమర్శించారు. పాలమామిడి పంచాయతీ కొక్కిరాపల్లి గ్రామం, గెమ్మెలి పంచాయతీ భూమిబొడ్డు గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు వంతల కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంక్షేమం పేరు చెప్పి ప్రజలను దోచుకుంటున్న వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, ధరల నియంత్రణ లేదు, ఉద్యోగాలు లేవు, అభివృద్ధి జాడే లేదన్నారు. గిరిజన ప్రాంతాల్లో అడుగడుగునా సమస్యలేనని, అన్ని రంగాలను మోసం చేస్తున్న ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని ఆమె చెప్పారు. భూమి బొడ్డు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు కొర్రా రంగారావు, గేమిలి నర్సింగరావు, కొర్రా సన్యాసిరావు, వంతల డుంబ్రి, కొర్రా భాస్కరరావు, వనకంగి నారాయణరావు, వండలం సత్యనారాయణ, మర్రి సుందరరావు టిడిపిలో చేరారు.

# రాష్ట్రంలో అభివృద్ధికి గాలికొదిలేసిన వైసిపి సర్కార్

రాష్ట్రంలో అభివృద్ధిని జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎల్.ఎన్.పేట మండలం కోవిలాం పంచాయతీ సర్పంచ్ నడిపల్లి నారాయణరావు ఆరోపించారు. కోవిలాం పంచాయతీ పరిధి బొరమాంబాపురం గ్రామంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని పాలకుల తీరుపై ఆయన ధ్వజమెత్తారు. ఇంటింటికి వెళ్లి పెరిగిన ధరలు, విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు, నిత్యవసర సరుకుల ధరలు, నిరుద్యోగం వంటి అంశాలపై సర్వే నిర్వహించారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు, కొమరాపు చిరంజీవి పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ

## మోదీ చేతిలో జగన్ కీలుబొమ్మ

నిత్యావసరాల ధరలు మండిపోతున్నా కేంద్రానికి, రాష్ట్రం పల్లెత్తు మాట అనడం లేదని నడిపల్లి విమర్శించారు. కేంద్రంలోని మోదీకి జగన్ మోకరిల్లారు అని, బీజేపీ చేతిలో వైసిపి కీలుబొమ్మగా మారిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలన్నారు.




LISTEN

పాలమామిడి పంచాయతీ కొక్కిరాపల్లి గ్రామం, గెమ్మెలి పంచాయతీ భూమిబొడ్డు గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యాక్రమంలో పాల్గొన్న పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ట్యాబ్‌ల కొనుగోళ్లలో భారీ కుంభకోణం: అయ్యన్న పాత్రుడు

రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన ట్యాబ్‌లకు సంబంధింది కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. నర్సీపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సుమారు రూ.5 లక్షలకు పైగా ట్యాబ్‌లను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఒకొక్క ట్యాబ్‌ను రూ.13,262కు కొనుగోలు చేశారన్నారు. అదే ట్యాబ్ మార్కెట్‌లో లేదా ఆన్‌లైన్‌లో 11, 999 రూపాయలకు లభిస్తుందని తెలిపారు. ఒకేసారి భారీ మొత్తంలో కొనుగోలు చేస్తే మరింత రాయితీ లభించేదని పేర్కొన్నారు. వీటి కొనుగోళ్లలో రూ.220 కోట్ల మేర అవినీతి జరిగినట్లు అనుమానంగా ఉందని ఆయన ఆరోపించారు. దీనిపై సత్వరమే విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఇబ్బందులు తప్పవని, ప్రజలు వాస్తవాలు గ్రహించి పిల్లల భవిష్యత్ కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు అడిగితే వారిపై కేసులు నమోదు చేయడం దారుణం. విధ్వంస, అవినీతి పాలనతో రాష్ట్రం అన్ని విధాల సర్వనాశనం అయింది.

-జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే

సంక్షిప్తం

కష్టాలు

## ప్రజల సమస్యల కోసమే ఇదేం ఖర్మ రాష్ట్రానికి

ఏలూరుజిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం పెద్దపాలపర్రు గ్రామంలో మండలపార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ఆధ్వర్యంలో మండలపార్టీ సమావేశం, రచ్చబండ, ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కైకలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

జ్ఞాపకాలు

## ఖమ్మం సభలో అధినేతను కలిసిన మొడియం

తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఖమ్మం సభలో పోలవరం మాజీ ఎంఎల్ఏ మొడియం శ్రీనివాస్ జీలుగుమిల్లి, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ నేతలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఖమ్మంలో కాసాని జ్ఞానేశ్వర్ నేతృత్వంలో పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్న సభలో పోలవరం మాజీ ఎంఎల్ఏ మొడియం శ్రీనివాస్ పాల్గొన్నారు. అయనతో పాటు తెలంగాణ టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనకరం

## అన్ని రంగాల్లో వైసిపి ప్రభుత్వం విఫలం: ఆరిమిల్లి

తణుకు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో కోమరవరం గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరిమిల్లి మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి అస్తవ్యస్త పాలనతో ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని అన్నారు. అన్ని రంగాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానని చెప్పి అరోజు హామీలు ఇచ్చి వాటిని అమలు చేసే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు.

# రైతులను ముంచిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే: యనమల కృష్ణుడు

-ఎందుకూ పనికిరాని ఆర్‌బికేలు

-మూతపడిన వ్యవసాయ శాఖ

తుని నియోజకవర్గం కోటనందూరు గ్రామంలో మండల టిడిపి ప్రెసిడెంట్ రాజబాబు ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా టిడిపి ఇన్‌చార్జి యనమల కృష్ణుడు పంట కోత కోసిన రైతులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం అన్ని విధాలుగా దగా చేస్తుందని విమర్శించారు. సబ్సిడీలు నిలిచిపోయాయి. రైతు భరోసా కేంద్రాలు ఎందుకూ పనికి రాకుండా ఉన్నాయి. వ్యవసాయ శాఖ మూతపడింది. దీంతో వ్యవసాయం సంక్షోభంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.



LISTEN

కార్యక్రమంలో సుర్ల లోవరాజు, అంకంరెడ్డి రమేష్, చిరంజీవి రాజు, లెక్కల భాస్కర్, గుడివాడ అప్పలనాయుడు(మాస్టర్), అంకంరెడ్డి బుల్లిబాబు, బోడపాటి సత్యనారాయణ, అంకం రెడ్డి సత్తిబాబు (లాయర్), పోతల రాంబాబు తదితరులు

## రాష్ట్ర భవిష్యత్ కోసం టిడిపిని గెలిపించాలి: ఆదిరెడ్డి శ్రీనివాస్

రాష్ట్రం, పిల్లల భవిష్యత్తు కోసం 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవశ్యకత మనందరిపై ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం 13వ డివిజన్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గన్ని కృష్ణ, ఆదిరెడ్డి వాసులు ముఖ్య అతిథులుగా హాజరై డివిజన్లోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన జగన్‌రెడ్డిని చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలన్నారు.

మనశ్శాంతి

## భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్బన్ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన క్రీస్తును దయా మూర్తిగా భావించి నిత్యం ప్రార్ధనలు చేస్తారన్నారు.

ప్రశ్నించాలి

## రాష్ట్రంలోని కాపులను మోసం చేస్తున్న వైఎస్ జగన్

రాష్ట్రంలోని కాపులను వైయస్ జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు మండి పడ్డారు.శుక్రవారం రామచంద్రపురం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పార్టీ కాపు నాయకులు మీడియాతో మాట్లాడారు. వైసిపి అధికారం చేపట్టిన తర్వాత గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 5 శాతం కాపు రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేదని కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని తప్పుడు ప్రచారంతో రిజర్వేషన్లను రద్దు చేశామన్నారు. కాగా ప్రస్తుతం పార్లమెంటు సమావేశంలో కాపులకు 5 శాతం రిజర్వేషన్ అంశం రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోనే ఉంటుందని తేల్చారు.



LISTEN

రాజమండ్రిలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్, గన్ని కృష్ణ, రాయి అప్పన్న బాబు, మజ్జిల శ్రీనివాస్, దాస్యం ప్రసాద్ తదితరులు

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఎప్పుడూ ప్రతిపక్షంపై బురదజల్లే మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తనపై ఉన్న సీబీఐ, ఈడీ కేసులు, బూడిద, గ్రావెల్, ఉపాధి నిధుల దోపిడీపై సమాధానం చెప్పగలరా?

– దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

# ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి దోచుకుతింటున్నారు: బోండా ఉమా

అండగా

ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి ప్రజల జీవితాలతో, వారి భవిష్యత్తుతో సీఎం జగన్ చెలగాటమాడుతున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. ఇదేం ఖర్మ మన ముదిరాజ్ సామాజిక వర్గానికి కార్యక్రమంలో భాగంగా విజయవాడలోని మధురానగర్ 29వ డివిజన్ పప్పులుమిల్లు సెంటర్‌లో ఉన్న ముదిరాజ్ కళ్యాణమండపంలో ముదిరాజుల ఆత్మీయ సమావేశం జరిగింది. 29, 1వ డివిజన్లకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమం ముసుగులో ప్రజలను ఆర్థిక దోపిడీకి గురిచేస్తున్నారన్నారు. మూడున్నరేళ్లలో విజయవాడలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. ప్రతి ఇంటా సమస్యలు ఉన్నాయని, ఇదేం ఖర్మ లో భాగంగా పర్యటిస్తున్న టిడిపి నాయకులకు స్థానికులు చెబుతున్నారన్నారు. అంతా కలిసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు ఆత్కూరి జానకి అరవింద్, సింగం వెంకన్న, ఆత్కూరి సుబ్బరాజు, పీవీఆం, ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

దన్నుగా

## అన్ని సామాజిక వర్గాలతో భేటీ

సెంట్రల్ నియోజక వర్గంలో అన్ని సామాజిక వర్గ వాసులతో సమావే శాలు నిర్వహిస్తామని, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గాలన్నీ టిడిపికి వెన్నుదన్నుగా ఉన్నాయని బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.



LISTEN

గురజాల టౌన్‌లోని వీఎంఏఎస్ క్లబ్‌లో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన దళిత శంఖారావం కార్యక్రమానికి హాజరైన టీడిపి నాయకులు, కార్యకర్తలు




LISTEN

విలక్షణ నటుడు కైకాల సత్యనారాయణ మృతికి మచిలీపట్నంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు

పర్యటన

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం: పత్తిపాటి

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, రానున్న రోజుల్లో అభివృద్ధి అడుగంటుతుందని మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు చెప్పారు. ప్రజలు ఆత్మ రక్షణలో పడి, సమాజం కూడా ప్రమాదంలో పడుతుందన్నారు. ఈ కారణంగా సమాజంలో నక్సలిజం పెరుగుతుందని వెల్లడించారు. దాచేపల్లి పోలీస్ స్టేషన్ వద్ద పత్తిపాటి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రమాదంలో పడితే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల మీద ప్రజలు నమ్మకం కోల్పోతే శ్రీలంకలో పరిస్థితులు ఆంధ్రప్రదేశ్‌లో కూడా తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు కూడా ఎవరికి వారు వారి ఆస్తులను కాపాడుకోవడానికి జగన్ రెడ్డి ప్రభుత్వం మీద తిరుగుబాటు చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. దానికి తాజాగా మాచర్లలో జరిగిన ఘటనే ఒక ఉదాహరణ అని చెప్పారు. మాచర్ల ఘటనలో బాధితులను పరామర్శించడానికి వెళ్తుంటే ఈ ప్రభుత్వానికి ఎందుకంత ఉలికిపాటని ప్రశ్నించారు. మాచర్ల ఘటనలో బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న పత్తిపాటిని పొందుగల వద్ద అరెస్ట్ చేసి దాచేపల్లి తరలించారు.

సంక్షిప్తం

సమరనాదం

## గురజాలలో టిడిపి 'దళిత శంఖారావం'

వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న దళిత వ్యతిరేక విధానాల్ని నిర సిస్తూ గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 'దళిత శంఖారావం' నిర్వహించారు. గురజాల టౌన్ లోని వీఎంఏఎస్ క్లబ్‌లో వేలాది మంది టీడిపి కార్యకర్తల మధ్య భారీ ఎత్తున నిర్వహించారు. తొలుత చల్లగుండ్ల గార్డెన్స్ నుంచి సభా ప్రాంగణం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్, జగ్జీవన్‌రాం, ఎన్టీఆర్ చిత్రపటాలకు యరపతినేని నివాళులర్పించారు.

పోరాటం

## రాష్ట్ర ప్రభుత్వ అవినీతి పాలనను ఎండగట్టండి

రాష్ట్రంలో జగన్ సాగిస్తున్న అరాచక పాలనని ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని టిడిపి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర (నాని) అన్నారు. స్థానిక టిడిపి నాయకులతో రవీంద్ర, కనకాచారి ఆధ్వర్యంలో క్లస్టర్ ఇన్‌చార్జుల సమావేశం జరిగింది. నాని మాట్లాడుతూ చంద్రబాబు సీఎం కావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు.

ప్రచారం

## తిరువూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్ శుక్రవారం తిరువూరులోని 96వ బూతు, 18వ వార్డులో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాలని దేవదత్ ముందు స్థానికులు మొరపెట్టుకున్నారు. టిడిపి వచ్చాక సమస్యలన్నీ పరిష్కార మవుతాయని హామీ ఇచ్చారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసిపి ప్రభుత్వ పాలనలో నిత్యావసర వస్తువుల నుంచి చెత్త వరకు ప్రతి దాని మీద పన్నులు వేసి ప్రజలను పట్టిపీడిస్తున్నారు. ఈ ప్రభుత్వానికి చరమగీతం తప్పదు.
- ముత్తుముల అశోక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

బాగుపడేదెప్పుడు

తెలుసుకోండి

## రైతులను ఆదుకోవడంలో జగన్ విఫలం

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద శుక్రవారం జిల్లా తెలుగు రైతు అధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. తెలుగు రైతు నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు నెల్లూరు ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలపై వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ధ్వజమెత్తారు. రైతులను ఆదుకోవడంలో సీఎం జగన్ విఫలమయ్యారన్నారు.

విజ్ఞప్తి

## వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి

కోవూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పోలం రెడ్డి దినేష్ రెడ్డి బుచ్చిరెడ్డిపాలెం మండలంలో పర్యటించారు. మండలంలోని పంచేడులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి లో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇదేం పాలన

## వైసిపి ప్రభుత్వంలో చితికిపోతున్న వ్యాపారస్తులు

వైసిపి ప్రభుత్వంలో చితికిపోతున్న వ్యాపారస్తుల పరిస్థితిని వివరిస్తూ టిడిపి ఆధ్వర్యంలో నెల్లూరులోని, స్టోన్‌హౌస్ పేటలో ఇదేంఖర్మ రాష్ట్రంలో వ్యాపారస్తులకు కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. పీఎల్ రావు, రమణయ్య పాల్గొన్నారు.



LISTEN

చిట్టమూరు మండలం యల్లసిరి పంచాయతీలో పర్యటించిన గూడూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి పాశం సునీల్ కుమార్ తదితరులు

# నిత్యావసరాల ధరలు పెరుగుతుంటే మధ్య తరగతి కుటుంబాలు ఎలా బతకాలి?

ఇదేం పాలన

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా, గూడూరు నియోజకవర్గం, చిట్టమూరు మండలం యల్లసిరి పంచాయతీలో గూడూరు ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. అనంతరం సునీల్ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఉన్న నిత్యావసర ధరలు, ప్రస్తుత ప్రభుత్వంలోని నిత్యావసర ధరలతో పోలుస్తూ, సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఈ ప్రభుత్వంలో ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారని, ఇలాంటి ముఖ్యమంత్రి మనకు ఉండటం ఇదేం ఖర్మ అని వాపోతున్నారన్నారు. ఈ పంచాయతీ లో అభివృద్ధి జరిగింది అంటే చంద్రన్న పాలనలో తప్ప, ప్రస్తుత ప్రభుత్వంలో ఒక్క పని కూడా చేయలేదని స్పష్టం చేశారన్నారు. స్థానికు వైసిపి నేతలు కార్యకర్తలను, పేదలకు ఇబ్బందులు పెడుతున్నారని, స్థలాలను లాకుంటున్నారని సునీల్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి ఆయన స్పందిస్తూ, ఇవన్నీ గుర్తు పెట్టుకుంటామని, వచ్చే ఎన్నికల్లో అధికారంలో వచ్చిన వెంటనే రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని చెప్పారు. జగన్ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని, ఈ రోజు ప్రభుత్వ పాలన చూసి అందరూ తిట్టుకుంటున్నారన్నారు.

పిలుపు

### రాక్షస పాలనకు స్వస్తి చెప్పాలి

గతంలో పండగలకు సరుకులను కానుకల రూపంలో ఇచ్చేవారమని, ఇప్పుడు కేవలం రేషన్ మాత్రమే ఇస్తున్నారని సునీల్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ రాక్షస పాలనకు స్వస్తి చెప్పి చంద్రన్న పాలనకు స్వాగతం పలకాలని సునీల్ కోరారు.



LISTEN

ప్రకాశం జిల్లా, మార్కాపురం పట్టణంలోని 31 వార్డులో 75, 76 బూత్‌లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధరల పెరుగుదలవల్లే రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది

నెల్లూరు నియోజకవర్గం, పెళ్లకూరు మండలం కొత్తూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో మాజీ పార్లమెంట్ సభ్యుడు, సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కరపత్రాల్ని పంపిణీ చేశారు. వైసిపి నేతృత్వంలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు నిధులు, విధులు లేకుండా నామమాత్రపు కార్పొరేషన్లుగా మారాయని ఎద్దేవా చేశారు. ప్రజలపై మోపుతున్న భారాల వల్ల అభివృద్ధి కుంటుపడింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

“అస్తవ్యస్త పాలనతో రాష్ట్ర ప్రజలు అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టేందుకు అంతా సిద్ధంగా ఉన్నారు. త్వరలోనే ఓటుతో బుద్ధి చెబుతారు.

– గౌరు చరితా రెడ్డి, పాణ్యం మాజీ ఎమ్మెల్యే



## సంక్షిప్తంగా

నిర్బంధం

### సీఎం కడప పర్యటన నేపథ్యంలో టిడిపి నేతలకు నోటీసులు

సీఎం కడప జిల్లా పర్యటన నేపథ్యంలో పలువురు టిడిపి నాయకులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. కొంత మందిని హౌస్ అరెస్టు చేశారు. టిడిపి కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణను హౌస్ అరెస్ట్ చేయగా, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివకు నోటీసులు జారీ చేశారు. తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియా ఉద్దీన్‌కు వన్‌టౌన్ పోలీసులు నోటీసులు జారీ చేశారు.

విన్నపం

### కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరిందాలని కోరుతూ టిడిపి జమ్మలమడుగు ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు ఆర్‌టీపీపీ సీఈకి వినతిపత్రం అందించారు. జీవో 409ను అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, మూడేళ్ల తరువాత తొలగించిన స్వీపర్లకు ఆ మూడేళ్ల జీతం ఇవ్వాలని కోరారు.

ప్రచారం

### చిత్తూరులో ‘ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి’

‘ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి’ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ దొరబాబు చిత్తూరు నగరంలోని 17, 18 డివిజన్లలో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో శుక్రవారం స్థానిక టిడిపి నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్తున్న టిడిపి సీనియర్ నేత పల్లె రఘునాథరెడ్డి

సంకల్పం

### బెస్త కార్పొరేషన్‌కు నిధులివ్వాలంటూ నిరాహార దీక్ష

బెస్త కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ టిడిపి బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యటగిరి రాంప్రసాద్, కమిటీ సభ్యులు నిరాహార దీక్ష చేపట్టారు. తిరుపతిలోని కృష్ణాపురంలోని టానాలో జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ పాల్గొని మద్దతు తెలిపారు. బెస్త కార్పొరేషన్ నిధులు ఎందుకు జారీ చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం నరసింహ యాదవ్ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.

# పింఛన్‌పై మాయమాటలు చెప్పి మోసంచేసిన జగన్

**ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి నేత పులివర్తి నాని మండిపాటు**

2019 ఎన్నికల్లో టిడిపి గెలిచి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యి ఉంటే మొదటి నెల నుంచే అవ్వతాతలు, వితంతు, అక్కాచెల్లెళ్లకు ప్రతినెలా రూ.3 పింఛన్ ఇచ్చేవారని టిడిపి చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు పులివర్తి నాని అన్నారు. ‘ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి’ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన చంద్రగిరి నియోజకవర్గంలోని ఏర్రావారిపాలెం మండలం నీరుబైలు పంచాయతీలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి వస్తే నెలకు రూ.3 వేల పింఛన్ ఇస్తానని నమ్మించిన జగన్ నాలుగేళ్లవుతున్నా మాట నిలబెట్టుకోలేదన్నారు. ఏడాదికి కేవలం రూ.250 చొప్పున పెంచుతూ, అవ్వతాతలకు సుమారు 6 వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టి మోసం చేశారని మండిపడ్డారు. రూ.200 ఉండే పింఛన్‌ను అధికారంలోకి వచ్చాక 5 రెట్లు పెంచి రు.1,000 చేసిన చంద్రబాబు మరోసారి రెట్టింపు చేసి రు.2,000 చేశారన్నారు. చెప్పిన హామీ అమలు చేయలేని అసమర్థ వైసిపి ప్రభుత్వం పన్నులు, కరెంటు చార్జీలు మాత్రం భారీగా పెంచేస్తోందని ఆయన మండిపడ్డారు.

భరోసా

### టిడిపి గెలిస్తేనే సంక్షేమం

పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే, పన్నుల భారం తగ్గాలంటే టిడిపి గెలవాలని, అందరూ తెలుగుదేశం వెంట నడవాలని పులివర్తి నాని విజ్ఞప్తి చేశారు. కరపత్రాలు పంచారు.



LISTEN

ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాయచోటి వచ్చిన టిడిపి నేత కాల్వ శ్రీనివాసులుకు ఘన స్వాగతం

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/



సీనియర్ నటుడు, మాజీ ఎంపీ, కైకాల సత్యనారాయణగారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నాను. విలక్షణ నటనతో విభిన్న పాత్రలకు జీవం పోసిన ఆయన మరణం సినీ పరిశ్రమకు తీరని లోటు.

– నారా లోకేష్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



LISTEN

గోకరాజుపల్లి గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. తంగిరాల సౌమ్య, కేశినేని శివనాథ్, సీతారామయ్య కోగంటి బాబు పాల్గొన్నారు.

ఇదేంఖర్మ

## వైసిపి పాలనలో అందరికీ అన్యాయం

రాష్ట్రంలో వైసిపి అధికారం చేపట్టాక అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే గోరంట్ల మండిపడ్డారు. రాజమండ్రి రూరల్ మండలం రాజవోలు గ్రామంలో శుక్రవారం ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు వివరించారు. ఎమ్మెల్యే వెంట రాజమండ్రి రూరల్ మండల టిడిపి శివప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వలసలు

## స్వాగత సన్నాహాక ఏర్పాట్లు

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు రేపు మధ్యాహ్నం గజపతినగరం మీదుగా విజయనగరం చేరుకోనున్నారు. మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గజపతినగరం నాలుగురోడ్ల కూడలి నుండి బైక్ ర్యాలీ ఏర్పాటు చేయనున్నారు. ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు హాజరవ్వాలన్నారు.

అసహనం

## వైసిపి పాలనకు చరమగీతం పాడాలి: పల్లె

వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అన్నివర్గాల ప్రజల జీవనం దుర్భరంగా మారిందని, ఆ పాలనకు చరమ గీతం పాడాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. నల్లమాడ మండలం పులగంపల్లిలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లె ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వైసిపి పాలనలో ప్రతి వస్తువు ధరలు పెంచుతున్నారేతప్ప, ప్రజలకు న్యాయం చేసింది ఏమీలేదన్నారు. పెట్రోల్ ధరలు ఏరాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలోనే ఉన్నాయన్నారు. మహిళలకు రక్షణ కల్పించలేని వైసిపి ప్రభుత్వం, దిశ చట్టం తీసుకొచ్చామని చెబుతున్నారేకానీ, అది చట్టమే కాదన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కరెంటు బిల్లులు ఏడుమార్లు పెంచారన్నారు.

బహిరంగ సవాల్

## ఉత్తరాంధ్ర వాసులు మూడు రాజధానులు కోరుకోవడం లేదు

అమరావతినే ఏకైన రాజధాని
చర్చలకు సిద్ధమా: బి.వి.రామ్

రాష్ట్రంలో ప్రజలు మూడు రాజధానులను కాదని ఏకైక రాజధాని మాత్రమే కోరుకుంటున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి. వి. రామ్ అన్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో చంద్రబాబు రాజాంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషమైన స్పందన లభించిందన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడాన్ని బట్టి ప్రజలు ముఖ్యంగా ఉత్తరాంధ్రవాసులు మూడు రాజధానులను కోరుకోవడం లేదని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిని మాత్రమే కోరుకుంటున్నారని స్పష్టమైందన్నారు. గతంలో ప్రజలు మూడు రాజధానులు కోరుకుంటున్నారు అంటూ చంద్రబాబు నాయుడు విశాఖ వచ్చినప్పుడు ప్రజలు అడ్డుకున్నారని చెప్పుకున్న వైసిపి నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని రామ్ సవాల్ చేశారు. ముఖ్యంగా స్పీకర్ తమ్మినేని సీతారాం, ఉత్తరాంధ్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్, ధర్మాన ప్రసాదరావు, సీదరి అప్పలరాజు సమాధానం చెప్పాలన్నారు. ప్రజలు మూడు రాజధానులను కోరుకుంటున్నారా లేక ఏకైక రాజధాని కోరుకుంటున్నారో తేల్చుకునేందుకు తను బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. ఉత్తరాంధ్ర మంత్రులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తనతో చర్చకు రావలసిందిగా ఆహ్వానించారు. రణ క్షేత్రమైన విజయనగరం వేదికగానే తాను బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ అన్నా, నారా చంద్రబాబు నాయుడు అన్నా భయం పట్టుకుందన్నారు.

## వైసిపి ప్రభుత్వంలో చితికిపోతున్న వ్యాపారస్తులు

వైసిపి ప్రభుత్వంలో చితికిపోతున్న వ్యాపారస్తుల పరిస్థితిని వివరిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ ఈ రాష్ట్రంలో వ్యాపారస్తులకి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ పి ఎల్ రావు, రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మెంటా వీరబ్రహ్మం గుప్తా, జోన్ పాల్గొన్నారు



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో సోమిరెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు



ఆ సంవత్సరం ఈ రోజు

1880



భోగరాజు పట్టాభి సీతారామయ్య జయంతి. స్వాతంత్ర్య సమరయోధుడు. మచిలీపట్నంలో ఆంధ్రా బ్యాంక్‌ను స్థాపించారు.

వసంతాల తెలుగుదేశం

చైతన్యరథం

శనివారం, 24 డిసెంబర్ 2022

1923 100 2023

పుట్టినరోజు

ఎన్‌టి రామారావు



తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎమ్‌జి రామచంద్రన్‌తో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్‌టి రామారావు

## ఖమ్మం సభతో భారాసా బేజారు

ఖమ్మంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన బహిరంగసభ విజయవంతం కావడంతో భారాసాగా పేరు మార్చుకున్న తెరాస ఖంగుతిన్నట్టుగా కనిపిస్తోంది. ఆ పార్టీ నాయకులు నిన్న పత్రికాసమావేశం పెట్టి, టిడిపి మీదా చంద్రబాబు మీదా అక్కసు వెళ్లగక్కారు. ఈ గాభరాకి కారణం కనుక్కోవడం కష్టం కాదు. తెలుగుదేశం సభకి ఖమ్మంలో పెద్దగా స్పందన లేకపోతే, భారాసా పట్టించుకునేది కాదు. తెలంగాణలో చచ్చిపోయిందని ప్రచారం చేసినా, ఇన్నాళ్ల తర్వాత మీటింగ్ పెట్టినా, జనం ఎగబడటాన్ని ఆ పార్టీ నాయకత్వం జీర్ణించుకోలేకపోతోంది. అందుకే ఇంత రియాక్షన్. అసలు టిడిపి అధినేత ఈ మీటింగ్‌లో భారాసా ప్రభుత్వం గురించి ఒక్క మాట మాట్లాడలేదు. అయినా ఎందుకని గులాబి పార్టీ నాయకులు చంద్రబాబు మీద ఇలా విరుచుకుపడ్డారు? ఎందుకంటే టిడిపికి తెలంగాణలో నాయకులు లేకపోయినా, కార్యకర్తలు, అభిమానులు ఇంకా చాలామందే ఉన్నారన్న విషయం ఖమ్మం సభతో మరొకసారి వెల్లడికావడాన్ని తట్టుకోలేకపోతున్నారు. టిడిపి తెలంగాణలో పునరుత్తేజం పొందుతున్నదన్న ఆక్రోశం వాళ్ల మాటల్లో కనబడింది. అందుకనే టిడిపి మీద గులాబి నేతలు అన్ని విమర్శలు గుప్పించింది. భారాస అని కొత్తగా తోలు కప్పుకున్నా, తెరాస డిఎన్‌ఏలోనే ప్రాంతీయ వాదం ఉంది. అందుకే గులాబి పార్టీ నాయకులు పోలవరం, ఏడు మండలాలు అంటూ మళ్లీ రెచ్చగొట్టే మాటలకి తెరతీశారు. ఇలాంటి సంకుచిత వ్యాఖ్యలతో తెలుగు ప్రజలని ఇంకా మోసం చేయలేరు.

## సీఎం టూర్ అంటేనే టార్చర్

సిఎం జగన్ ఏదైనా ప్రాంతానికి పర్యటనకు వెడితే ఆ ప్రాంతం ప్రజలు నరకం చూడవలసిందే. ఒకచోట కాదు ప్రతి చోటా ఇదే తంతు. ముందుగా ప్రతిపక్ష నేతలను గృహనిర్బంధం లేదా అరెస్టులు చేస్తారు. పర్యటనకు ముందు రోజు కర్ఫ్యూలాంటి నిబంధనలు విధిస్తుంటారు. జనం రోడ్డు మీద కనిపిస్తే కాల్చి వేస్తామన్నట్టుగా ప్రవర్తిస్తారు. ఇక సీఎం వచ్చే రోజు చెప్పనక్కరలేదు. పోలీసులు చేసే అతికి హద్దు అంటూ ఉండదు. ఆ ప్రాంతంలో వాహనాలు తిరగకూడదు, దుకాణాలు మూసేయాలి. వలంటీర్లు ఉదయం నుంచే రోడ్ల మీదకు వచ్చేయాలి. వీలైతే స్కూళ్లు కూడా మూయించి, ఆ పిల్లల్ని సైతం రోడ్డుమీద నిలబెట్టాలి. అందుకే సీఎం టూర్ అంటే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

## కైకాల: ఎన్టీఆర్‌తో సాన్నిహిత్యం, టిడిపితో అనుబంధం




శ్రీనివాస ప్రసాద్

భారతీయ చలన చిత్రపరిశ్రమలో మరో తార దివికెగసింది. ఎన్‌టి రామారావు తర్వాత తెలుగు చిత్రసీమలో అంతటి పేరు ప్రఖ్యాతులు పొందిన కైకాల సత్యనారాయణ అనారోగ్యంతో కన్నుమూశారు. కైకాల నిజంగా నవరస నటనా సార్వభౌముడే. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు, మద్దతుగా నిలిచిన కొద్దిమంది సినీ నటులలో కైకాల ఒకరు. తెలుగుదేశం పార్టీ అన్నా, ఎన్టీఆర్ అన్నా కైకాలకు విపరీతమైన అభిమానం. ఎన్టీఆర్ సైతం కైకాల పట్ల అదే స్థాయిలో అభిమానం కనబర్చేవారు. వారిరువురి మధ్య సోదర బంధం లేదా అంతకు మించి అనే రీతిలో సాన్నిహిత్యం ఉండేది.



చిత్రసీమలో ఒకసారి దానవీరశూరకర్ణ, కురుక్షేత్రం సినిమాల మధ్య పోటీ ఏర్పడినప్పుడు నటీనటులు అందరూ రెండుగా విడిపోయారు. ఆ పరిణామం ఎన్టీఆర్‌కు ఒకింత ఆగ్రహం కలిగించింది. కురుక్షేత్రంలో నటించిన నటులు ఎవ్వరినీ తన చిత్రంలోకి తీసుకోకూడదు అని ఎన్టీఆర్ నియమం పెట్టుకున్నారు. అయితే కైకాల ఒక్కరికే మినహాయింపు లభించింది. ఆ సమయంలో రెండు చిత్రాల్లోనూ నటించిన ఏకైక నటుడు కైకాల ఒక్కరే. కైకాల పట్ల ఎన్టీఆర్‌కు వున్న గౌరవం, అభిమానాలకు ఈ సంఘటనే నిదర్శనం. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సైతం కైకాల పట్ల అదే అభిమానం, గౌరవం కనబర్చారు. 1996 లోకసభ ఎన్నికలలో మచిలీపట్నం స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారు. తొలిసారి రాజకీయ అరంగేట్రం చేసిన కైకాల ఆ ఎన్నికలలో ఘనవిజయం సాధించారు. అప్పటి నుంచి తుదిశ్వాస విడిచేవరకూ కైకాల తెలుగుదేశం పార్టీ అభిమానిగానే కొనసాగారు. దాదాపు 750 పైగా చలనచిత్రాలలో నటించటంతో పాటు రాజకీయాల్లోనూ రాణించిన కైకాల అజాతశత్రువుగా గుర్తింపు పొందారు. సినిమాలలో ప్రతినాయక పాత్రలు పోషించినా, నిజజీవితంలో కైకాల ఎంతో మృదుస్వభావి.

WATCH LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రైతులు దోపిడీకి గురవుతూ సాయం కోసం ఎదురుచూస్తుంటే సర్కార్ దళారులకు కొమ్ముకాస్తూ అన్నదాతల ఆత్మహత్యలకి కారణమవుతున్నారు. దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలకు శుభాకాంక్షలు. -దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే

## ఏమన్నారంటే



### జగన్ పాలనంటే హామీలిచ్చి మర్చిపోవడం: లోకేశ్

'కడప ఉక్కుఫ్యాక్టరీ మూడేళ్లలో పూర్తి చేస్తామని శంకుస్థాపన చేసిన రోజు మీరిచ్చిన హామీ గుర్తుందా కోతల రెడ్డి గారూ" అంటూ సీఎం జగన్‌పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ విరుచుకుపడ్డారు. ఉక్కు ఫ్యాక్టరీ ఏది? ఎక్కడ? అని ప్రశ్నించారు. ఉక్కు సంకల్పంతో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించి, 25 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తానని ఊరించి ఉసూరు మనిపించారన్నారు. కన్నతల్లిలాంటి కడపకు, రాజకీయ జీవితం ఇచ్చిన రాయలసీమ గడ్డకు జగన్ తీరని ద్రోహం చేశారని విమర్శించారు. కడప ఉక్కుఫ్యాక్టరీ పూర్తి కావడానికి ఓ సారి బటన్ నొక్కండి" అంటూ లోకేష్ ఎద్దేవా చేశారు.



### ప్రజలంతా 'ఇదేం ఖర్మ' అంటున్నారు: గోరంట్ల

ప్రజలంతా ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అని అనుకుంటున్నారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. ఉపాధి లేక వలసలు పోతున్నారని, చేతివృత్తుల వారు నష్టపోతున్నారన్నారు. ఎక్కడ చూసినా అవినీతి పేరుకుపోయిందని, ఇసుక రేట్లు పెంచే శారని, ఇళ్ల స్థలాల చదును పేరుతో కొండలును పాతాళానికి తవ్వేశారన్నారని విమర్శించారు. టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీల్లో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అన్యాయం జరుగుతోందని, కాలనీల్లో మౌలిక సదుపాయాలు లేవని పన్నులు, ధరల పెంపుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి గట్టిగా గుణపాఠం చెప్పి టిడిపి గెలిపించాలన్నారు.



### సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలి: తిప్పేస్వామి

రాష్ట్రంలోని ప్రజలు సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని కోరుకుంటున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు తిప్పేస్వామి అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా మడకశిర నియోజకవర్గంలో పర్యటించి మీడియాతో మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయని వీధి దీపాలు లేక దుర్భరమైన పరిస్థితిని పల్లె ప్రజలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వ హాయంలో రైతులు, రైతు కూలీలు, భవన నిర్మాణ కార్మికులు అన్ని రంగాలలో కుదేలయ్యారని తెలిపారు. సరుకులు ధరలు పెంచి ప్రజలపై పెనుబారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



### అవ్వ తాతలకూ అన్యాయమే: హరిప్రసాద్

అవ్వ తాతలకు మనవడిగా ఆదుకుంటానని చెప్పి నమ్మించి మోసం చేసిన జగన్ జనవరి సంక్రాంతి కానుకగా జిల్లా వ్యాప్తంగా 20 నుంచి 30 వేల పింఛన్లు తొలగించి వారికి ద్రోహం చేశారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ అన్నారు. జగన్ నిబంధనల పేరుతో సంక్షేమ పథకాలలో కోతలు విధిస్తూ పథకాలకు తూట్లు పొడుస్తున్నాడనీ, చివరకు అవ్వ తాతలకు మనమడిగా ఆదుకుంటానని చెప్పి నిబంధనల పేరుతో వేల సంఖ్యలో పింఛన్లు తొలగించడం ఎంతవరకు సబబన్నారు. అవ్వతాతల ఆగ్రహానికి గురికాక తప్పదని జోస్యం చెప్పారు. జగన్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు.

## నివాళి



LISTEN

హైదరాబాద్‌లో సినీనటుడు కైకాల సత్యనారాయణ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, పార్టీ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, టిడి జనార్థన్




LISTEN

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, జీవన విధానాలపై సూచనలు అందిస్తున్న న్యూట్రిఫుల్ యాప్‌ను వాట్సప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# రాకాసి చీమల దండు

## ఆవేదన వ్యక్తం చేస్తున్న స్థానికులు




నాగావళి నదీతీర ప్రాంతాల్లోని ఆమదాలవలస, బూర్జ మండలాల్లో రాకాసి చీమల బెడద వేధిస్తోంది. ప్రజలతో పాటు పశువులు, పంటలకు వీటి నుంచి ముప్పు తప్పడం లేదు. ఇవి కనీసం నిద్రపోకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీమలు పుట్టలను వదిలి వచ్చి చెట్ల పైనా, గోడల పైన ఖాళీ ప్రదేశాల్లోనూ, సంచరించడమే కాకుండా ఆయా గ్రామస్థుల కాళ్లపై ఎక్కి దిగే సమయంలో ద్రావణాన్ని విడిచి పెట్టి వెళ్తున్నాయని చెబుతున్నారు. కొంత సమయం తరవాత దురదలు వచ్చి దద్దుర్లుగా మారుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. అధికారులు వీటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

గ్రామాల్లో వీటి బారిన పడిన ప్రజలు అవస్థలు పడుతున్నారు. శ్రీకాకుళంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నట్లు, దీంతో రూ.10 వేల వరకూ ఖర్చు అవుతున్నట్లు చెబుతున్నారు. అధికారులు అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. ఆవుల కళ్లపై ఎక్కి దిగిన తరువాత కురుపులు అవుతున్నాయని, దీంతో జ్వరం వచ్చి పశువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వాపోతున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

# వ్యవసాయం



> చేపల వ్యాపారంలోకి దిగాలనుకుంటే తగినంత భూమిని ఎంచుకోండి. భవిష్యత్తులో మీ వ్యాపారాన్ని విస్తరించేటప్పుడు అది మీకు ఉపయోపడుతుంది. లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి.

## శీతాకాలంలో చేపల పెంపకం జాగ్రత్తలు పాటిస్తే ఆశాజనకం



శీతాకాలంలో చేపల్లో రోగ నిరోధకశక్తి తక్కువగా ఉండి మృత్యువాత పడుతుంటాయి. ఈ సమస్య నుంచి బయటపడాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి. నాణ్యమైన మేత వేస్తూ మంచినీటి చెరువుల్లో చేపలు పెంచితే ఆదాయం ఆశాజనకంగా ఉంటుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. 100 కిలోల మేతలో 15కిలోల వేరుశనగ చెక్క మినరల్స్ వాడాలని నిపుణులు సూచిస్తున్నారు. అవకాశం ఉన్న చోట "ఏరియేటర్స్" అమర్చితే చేప పెరుగుదలలో వేగం ఉంటుంది. మొదటి మూడు, నాలుగు నెలల్లో చేప పెరుగుదల వేగం ఆధారంగా చలికాలంలో రోగనిరోధక శక్తి అంచనా వేసుకోవాలి. పేను సమస్య పరిష్కారానికి కర్రలు, సంచులను మార్చుకోవాలి. సాధారణ పద్ధతిలో ఎకరాకు ఎనిమిది నెలల్లో 25 టన్నుల దిగుబడి వస్తుంది. అయితే ఎకరాకి పెట్టుబడి రూ.2 లక్షలకు పైగా అవుతుంది. కొన్ని పంటలకు నష్టం వచ్చినా, మరో పంటలో సులభంగా లాభాలు పొందవచ్చు.



తెలుసుకుందాం..

## హైడ్రోఫోనిక్స్ వ్యవసాయం అంటే ఏమిటి?

హైడ్రోఫోనిక్స్ వ్యవసాయం అంటే కేవలం నీరు, ద్రవరూపంలో ఉన్న సూక్ష్మ పోషకాలను పంపిణీ చేసేందుకు ట్యాంకర్, పైపులతో కూడిన నిర్మాణ స్వరూపం ద్వారా సాగు చేయడం. హైడ్రోపోనిక్స్ వ్యవసాయం అనేది విదేశాల్లో బాగా పాపులర్ అయింది. ఇప్పుడిప్పుడే ఈ నూతన వ్యవసాయ పద్ధతి ఇండియాలోకి అడుగుపెడుతోంది. ఈ పద్ధతిలో వ్యవసాయం చేయాలంటే మట్టి అవసరం లేదు. నీరు కూడా చాలా తక్కువ. ఇక క్రిమిసంహారక మందుల ఖర్చు కూడా ఎక్కువ ఉండదు. కొబ్బరి పీచుతో తయారుచేసిన కోకోపిట్‌ను ట్రేలలో పరిచి అందులో విత్తనాలు వేస్తారు. ట్రేలను నీళ్లతో తడిపితే చాలు. ఇక మొలకలు వచ్చి తర్వాత డ్రిప్ పద్ధతిలో నేరుగ వేళ్లకే సాగునీరు అందిస్తారు. ఇక మొక్కలు పెరగడానికి అవసరమయ్యే నత్రజని, క్యాల్షియం, జింక్, ఐరన్ వంటివన్నీ డ్రిప్ ద్వారా అందిస్తారు.

సమాచారం

## అరటిలో నులి పురుగు, పేనుబంక నివారణ చర్యలు

అరటిని నాటే సమయంలో కార్బోఫ్యూరాన్ 3G లేదా ఫోరేట్ 10G ఏ10 గ్రా/ వాడాలి. లేదా 250-400 గ్రాముల వేపపిండిని వేయాలి. పేనుబంక ద్వారా అనేక వైరస్‌లు తోటని నాశనం చేస్తాయి. బంచీ టాప్ వైరస్‌కి వాహకంగా ఉంటుంది. ఇవి రసాన్ని పీల్చి మొక్కల నాశనానికి కారణం అవుతాయి. అధిక తేమ శాతం వీటి తాకిడికి అనుకూలంగా ఉంటుంది. పేనుబంక ఎక్కువగా ఆకుల దిగువ బాగాన ఉంటాయి. 10-15 రోజుల వ్యవధిలో మోనోక్రోటోఫాస్ (0.05%) లేదా మలాథియాన్ (0.1%) పిచికారీ చేయడం వలన పేనుబంకని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. ఇది పునరావృతం కాకుండా నిరోధించడానికి ఫోరేట్ ఏ 1.0 కిలో/హెక్టారు మొక్కలపై కాకుండా నేలలో వేసుకోవాలి.



### పంట ధరలు

| | | | |
|---|---|---|---|
| | | బంగాళాదుంప | 30 |
| ఉల్లిపాయలు | 23 | క్యాబేజీ | 15 |
| టమోటా | 14 | అల్లం | 82 |
| పచ్చిమిరపకాయలు | 20 | వంకాయలు | 14 |
| బీట్‌రూట్ | 24 | దోసకాయ | 30 |
| క్యారెట్ | 25 | వెల్లుల్లి | 102 |

## ఇంటి అందాలను రెట్టింపు చేసే బెగోనియా

బెగోనియా.. అడుగు కంటే తక్కువ ఎత్తు, 4 అంగుళాల మేర వెడల్పు... చూడ్డానికి చిట్టిమొక్కే అయినా, రంగురంగుల పువ్వులను ఉత్పత్తి చేయడంలోనూ.. ఇంటికి కొత్తశోభను తేవడంలోనూ గట్టి మొక్కే... ఈ బెగోనియా మొక్కలు బాల్కనీలో, డాబాపైన పెంచితే మీ ఇంటి అందాన్ని రెట్టింపు చేస్తాయి. తెలుగు, ఎరుపు, గులాబీ, పసుపు, నారింజ రంగుల్లో పువ్వులను అందిస్తాయి. ఇంటిలోపల కంటైనర్లలో కూడా పెంచుకోవచ్చు. ఈ మొక్కలు ఎక్కువగా నీడ పట్టున పెరుగుతాయి. విండో బాక్సుల్లో, బాల్కనీలో కుండీల్లోగానీ పెంచుకోవచ్చు. బెగోనియా మొక్కలు ఏకరీతిగా ఉంటాయి. విత్తనాల నుంచి సులభంగా మొలకెత్తుతాయి. ఆకులు, కాండం నుంచి కూడా వ్యాప్తి చెందుతుంది. వాక్స్ బెగోనియా, ట్యూబరస్ బెగోనియా, కేన్ బెగోనియా, రైజోమాటస్ బెగోనియా, రెక్స్ బెగోనియా వంటి రకాలు ప్రస్తుతం విరివిగా దొరుకుతున్నాయి.



చైతన్యరథం

https://www.telugudesam.org/

జోడో యాత్రలో కోవిడ్ నిబంధనలు పాటించాలని రాహుల్ గాంధీకి లేఖ రాయడం రాజకీయం కాదు. ఆరోగ్య మంత్రిగా జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఉంది.
- మాన్సుఖ్ మాండవియా, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి





# భారత్ బయోటెక్ వ్యాక్సిన్‌కు ఆమోదం: నేటి నుంచి లభ్యం

భారత్ బయోటెక్ సూది రహిత ఇంట్రానాసల్ కోవిడ్ వ్యాక్సిన్‌ను 18 ఏళ్లు పైబడిన వారికి బూస్టర్ డోస్‌గా కేంద్ర ఆరోగ్యశాఖ ఆమోదించిందని అధికారిక వర్గాలు తెలిపాయి. సూది రహిత వ్యాక్సిన్ ప్రైవేట్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటుంది. శుక్రవారం సాయంత్రం కోవిన్ ప్లాట్‌ఫారమ్‌లో దీనిని ప్రవేశపెడతామని వారు తెలిపారు. నాసికా వ్యాక్సిన్ బీబీవీ 154 నవంబర్‌లో డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి 18 ఏళ్లు పైబడిన వారికి హెటెరోలాగస్ బూస్టర్ డోస్‌గా అనుమతి పొందింది. చైనా, మరికొన్ని ఇతర దేశాల్లో కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వ్యాక్సిన్‌కు ఆమోదం లభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ప్రజలను ఆత్మ సంతృప్తికి వ్యతిరేకంగా హెచ్చరించారు. రద్దీగా ఉండే ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని కోరారు. ప్రత్యేకించి అంతర్జాతీయ విమానాశ్రయాల్లో నిఘా చర్యలను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం నుంచి వచ్చే అంతర్జాతీయ ప్రయాణికుల్లో 2 శాతం మందిని యాదృచ్ఛికంగా పరీక్షించనున్నట్లు కేంద్రం ప్రకటించింది. చైనా, బ్రెజిల్, ఫ్రాన్స్, జపాన్, దక్షిణ కొరియాల్లో రోజువారీ కేసులు పెరుగుతున్న తరుణంలో ఇతర దేశాల నుంచి ఏదైనా కొత్త కరోనా వైరస్ వేరియంట్ ప్రవేశించే ప్రమాదాన్ని తగ్గించడానికి ఇన్‌కమింగ్ ప్రయాణికులను రాండమ్‌గా పరీక్షించడానికి చర్య తీసుకుంటున్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ముందు జాగ్రత్తగా మోతాదు తీసుకోవడం మంచిదని సూచించారు.

విముక్తి

## నేపాల్ జైలు నుంచి చార్లెస్ శోభరాజ్ విడుదల

భారతీయ, వియత్నామీస్ దంపతులకు చెందిన ఫ్రెంచ్ వ్యక్తి చార్లెస్ శోభరాజ్, హత్య ఆరోపణలపై 19 ఏళ్ల జైలు శిక్ష తర్వాత సుప్రీంకోర్టు ఆదేశంతో శుక్రవారం నేపాల్ జైలు నుంచి విడుదలయ్యాడు. శోభ్‌రాజ్‌కు సంబంధించిన పత్రాలను ప్రాసెస్ చేసేందుకు ఇమ్మిగ్రేషన్ అధికారులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.



ఆలోచించాలి

## నగదు విరాళాలపై పరిశీలన: ఈసీ ప్రతిపాదన

రాజకీయ పార్టీలకు అనామక నగదు విరాళాలను ప్రస్తుత రు. 20,000 నుంచి రు. 2,000కి పరిమితం చేయాలనే ఎన్నికల కమిషన్ (ఈసీ) ప్రతిపాదన పరిశీలనలో ఉందని న్యాయ మంత్రి కిరెన్ రిజిజు రాజ్యసభకు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలను సంప్రదించారా అని ఎండీఎంకే అధినేత ఎం.వైకో ప్రశ్నకు బదులిచ్చారు.



తాత్కాలికం

## మాజీ పోలీస్ అధికారికి బెయిల్

యాంటీలియా బాంబు బెదిరింపు, మన్సుఖ్ హిరాన్ హత్య కేసులో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) అరెస్టు చేసిన డిస్మిస్డ్ పోలీసు రియాజుద్దీన్ కాజీకి బాంబే హైకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. నిందితుడైన పోలీసు సచిన్ వాజ్‌తో సన్నిహితంగా పనిచేసిన కాజీ, ముంబై క్రైమ్ బ్రాంచ్‌లోని క్రైమ్ ఇంటెలిజెన్స్ యూనిట్ (సీఐయు)లో పనిచేశారు.

అప్రమత్తం

## సిక్కింలో ఘోర రోడ్డు ప్రమాదం 16 మంది భారత జవాన్ల మృతి



ఉత్తర సిక్కిం జెమా వద్ద జవాన్లతో వెళ్తున్న ఆర్మీ ట్రక్కు శుక్రవారం ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 16 మంది దుర్మరణం పాలైనట్లు తెలుస్తోంది. మృతుల్లో 13 మంది జవాన్లు, ముగ్గురు అధికారులు ఉన్నట్లు సమాచారం. భారత-చైనా సరిహద్దు ప్రాంతంలో చాటేన్ నుంచి తంగూ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ట్రక్కు మలుపు తీసుకునే సమయంలో వాహనం వెనక్కి ఒరిగి లోయలో పడిపోవడంతో ఈ ఘోరం జరిగినట్లు ఇండియన్ ఆర్మీ ప్రకటించింది. ఎంత మంది గాయపడ్డారన్నది తెలియాల్సి ఉంది. ఘటనపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశానికి జవాన్లు అందించిన సేవలు మరువలేనివని అన్నారు.

ఉపశమనం

## ఉమర్ ఖలీద్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు

తన సోదరి వివాహానికి హాజరయ్యేందుకు జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జెఎన్‌యు) మాజీ విద్యార్థి ఉమర్ ఖలీద్‌కు వారం రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు అయింది. శుక్రవారం ఇక్కడి తీహార్ జైలు నుంచి విడుదలైనట్లు అధికారులు తెలిపారు. జైలు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, 2020 ఫిబ్రవరిలో ఈశాన్య ఢిల్లీ అల్లర్లకు సంబంధించిన కేసులో అరెస్టయిన ఖలీద్‌కు అదనపు సెషన్స్ జడ్జి అమితాబ్ రావత్ ఉపశమనం కల్పించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

చైనాలో కరోనా విజృంభణ ఆందోళన కలిగిస్తోంది. వయో వృద్ధులకు త్వరితగతిన టీకాలు వేయాలి. చైనాకు కావాల్సినంత సాయం చేయడానికి డబ్ల్యూహెచ్ఓ సిద్ధంగా ఉంది. - టెడ్రోస్ అథానమ్





LISTEN

న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితికి రష్యన్ మిషన్ వ్యాఖ్య కోసం చేసిన అభ్యర్థనకు వెంటనే స్పందించలేదు. ఉత్తర కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నివేదికలను నిరాధారమైనదిగా పేర్కొంది.

# యుద్ధం ముగింపునకు సిద్ధం

## నిర్మాణాత్మక శాంతి చర్చలకు రెడీ: పుతిన్

అమెరికా నుంచి ఉక్రెయిన్ పేట్రియాట్ క్షిపణులు కొనుగోలు చేయడం, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ వాషింగ్టన్ పర్యటన సందర్భంగా ప్రకటించిన మేరకు ఆ దిశలో పరిస్థితులు లేవని వ్లాదిమిర్ పుతిన్ వ్యాఖ్యానించారు. తన లక్ష్యాన్ని సాధించకుండా మాస్కోను నిరోధించే ప్రయత్నాలు ఫలించవని ఆయన స్పష్టంచేశారు. మాస్కోలో జరిగిన బోర్డ్ ఆఫ్ డిఫెన్స్ మినిస్ట్రీకి విస్తరించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆ తరువాత విలేకరులతో మాట్లాడుతూ, పేట్రియాట్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ విస్తృతంగా అధునాతనమైనదిగా భావిస్తున్నప్పటికీ వాటిని పురాతనమైనవిగా కొట్టివేశారు. వీటిని ఎదుర్కొనే మార్గం తమ వద్ద ఉన్నదని చెబుతూ, ఉక్రెయిన్‌లో యుద్ధానికి ముగింపు పలకాలని రష్యా కోరుకుంటోందని, ఇది అనివార్యంగా దౌత్యపరమైన పరిష్కారాన్ని కలిగి ఉంటుందని ఆయన అన్నారు. ఆయన నోటివెంట యుద్ధమనే మాట తొలిసారి వచ్చింది. సైనికపరంగా వివాదాన్ని పొడిగించడం తమ విధానం కాదని, యుద్ధం ముగించేందుకు ప్రయత్నిస్తామని, అదెంత త్వరగా జరిగితే అంత మంచిదన్నారు. అర్ధవంతమైన చర్చలకు ఎదురుచూస్తున్నామని, నిర్మాణాత్మక శాంతి చర్చలకు తామెప్పుడూ వ్యతిరేకం కాదని ఆయన ప్రకటించారు. ఆయన వాదనను అమెరికా పూర్తిగా కొట్టేసింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి చర్చల దిశలో పుతిన్ చేపట్టిన చర్యలు శూన్యమని వైట్‌హౌస్ ప్రతినిధి జాన్ కిర్బీ చెప్పారు. చర్చలకు తాము తలుపులు తెరిచే ఉంచామని పుతిన్ చెప్పారు. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ విలేకరులతో మాట్లాడుతూ, ఉక్రెయిన్‌లో పేట్రియాట్ వ్యవస్థను మోహరించడం సమస్య పరిష్కారానికి అనుకూలంగా ఉండదని అన్నారు. ఉక్రెయిన్‌లో రష్యన్ దళాలను బలోపేతం చేయడంలో సహాయపడటానికి వాగ్నర్ గ్రూప్ ఉత్తర కొరియా నుంచి పదాతిదళ రాకెట్లు, క్షిపణులను గత నెలలో డెలివరీ చేసిందన్నారు.

సాయం

### చైనాకు భారత్ జ్వర మందులు ఎగుమతి

కోవిడ్ కేసులను అరికట్టేందుకు చైనా పోరాడుతున్న నేపథ్యంలో చైనాకు జ్వరం మందులను ఎగుమతి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ధ్రువీకరించింది. న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయం ఇంకా స్పందించలేదు.



సంక్షోభం

### పాక్ పంజాబ్ సీఎంను డీనోటిఫై చేసిన గవర్నర్

పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో రాజ్యాంగ సంక్షోభం బలిగుర్ రెహ్మాన్ తలెత్తింది. ముఖ్యమంత్ర చౌదరి పర్వేజ్ ఎలాహిని గవర్నర్ డీనోటిఫై చేశారు. తన ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయని ప్రకటించారు. విశ్వాస పరీక్షను ఎదుర్కోవాలని తానిచ్చిన ఆదేశాలను పాటించనందుకు ఆయనీ నిర్ణయం తీసుకున్నారు. పంజాబ్‌లో ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) పాలకపార్టీగా ఉంది.

### కాబూల్‌లో మహిళల నిరసన

విద్యార్థినులపై వర్సిటీ నిషేధానికి వ్యతిరేకంగా కాబూల్‌లో మహిళలు నిరసన చేపట్టారు. గురువారం కాబూల్‌లో మహిళలకు విశ్వవిద్యాలయ విద్యపై నిషేధానికి వ్యతిరేకంగా ఆఫ్ఘన్‌లు నిరసన తెలిపారు. కాబూల్ విశ్వవిద్యాలయం ఎదుట వందల సంఖ్యలో మహిళలు గుమికూడి మహిళా విద్య పట్ల తాలిబన్ల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. 'విద్య మా హక్కు' అనే ప్లకార్డులు పట్టుకుని వారు నిరసన పదర్శన నిర్వహించారు.

### వృద్ధులతో చైనా ఆసుపత్రుల కిటకిట

కోవిడ్ మహమ్మారితో దేశం అతలాకుతలమవుతున్న నేపథ్యంలో చైనాలోని ప్రధాన నగరాల్లోని ఆసుపత్రులు వృద్ధులతో కిటకిటలాడుతున్నాయి. సామూహిక పరీక్షలు చేయించుకుంటున్న ప్రతి పదిమందిలో తొమ్మిది మందికి పాజిటివ్ సూచనలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. ఈ ప్రాణాంతక మహమ్మారి అత్యంత వేగంగా విజృంభిస్తోంది. చాలా ఆసుపత్రుల్లో శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న వృద్ధులు కనిపిస్తున్నారు.



భారత్‌తో ఉన్న వివాదాలను చర్చలతో పరిష్కరించుకోవాలని పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం పిలుపు నిచ్చింది. ఉగ్రవాద అనుకూల వైఖరిని విడనాడి పొరుగు దేశంతో మిత్రత్వాన్ని నెలకొల్పుకునేందుకు కృషి చేయాలని హితవు చెబుతున్నామని భారత్ చేస్తున్న ఆరోపణలను పాక్ కొట్టిపారేసింది. భారత్‌తో అన్ని సమస్యలను పరిష్కరించుకునే రీతిలో చర్చలకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## చిత్రం



'విభిన్న పాత్రల్లో నటించి, తన విలక్షణ నటనతో అభిమానుల చేత నవరస నటనా సార్వభౌమ అనిపించుకున్న మేటి నటులు, టీడీపీ మాజీ ఎంపీ కైకాల సత్యనారాయణ గారి మరణం విచారకరం.

– వెంకటేష్, సినీ హీరో



2

నటన, రుచికరమైన భోజనం రెండూ కైకాలకు ప్రాణమని, ఆయన మరణం ఎంతగానో కలచి వేసిందని, కైకాలతో తనకున్న జ్ఞాపకాలను చిరంజీవి గుర్తు చేసుకున్నారు.



## సీనియర్ నటుడు 'కైకాల' కన్నుమూత

సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ ఫిలింనగర్‌లోని తన నివాసంలో శుక్రవారం ఉదయం 4 గంటలకు తుదిశ్వాస విడిచారు. కైకాల మృతిపట్ల పలువురు రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. అభిమానుల సందర్శనార్థం ఫిల్మ్‌నగర్‌కు ఆయన భౌతికకాయం తరలించనున్నారు. శనివారం మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. 60 ఏండ్లపాటు చిత్రపరిశ్రమకు సేవలందించిన కైకాల 1935, జులై 25న కృష్ణాజిల్లా కొతవరంలో జన్మించారు.



## ఎస్వీఆర్ తర్వాత ఏకైక నటుడు కైకాల సత్యనారాయణ

60 ఏండ్లపాటు చిత్రపరిశ్రమకు సేవలందించిన కైకాల మొత్తం 777 సినిమాల్లో నటించారు. యమధర్మరాజు, దుర్యోధనుడు, దుశ్శాసనుడు, కర్ణుడు, భరతుడు, రావణాసురుడు, ఘటోత్కచుడి ప్రాత్రల్లో మెప్పించారు. ఎస్వీ రంగారావు మరణానంతరం ఆయన పోషించాల్సిన గంభీరమైన పాత్రలు ఎక్కువగా సత్యనారాయణను వరించాయి. అటు పౌరాణికం, ఇటు జానపదం, సాంఘిక చిత్రాల్లో బలమైన పాత్రలు దక్కాయి. చివరిగా 'మహానటుడు' చిత్రంలో కనిపించారు. 1994లో నంది పురస్కారం, 2011లో రఘుపతి వెంకయ్య పురస్కారం అందుకున్నారు. 1996లో మచిలీపట్నం ఎంపీగా గెలుపొందారు.

## క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య తొలి టి20 మ్యాచ్ జనవరి 3న జరగనుంది.



### ముగిసిన చివరి టెస్టు రెండోరోజు ఆట: భారత్ 314కు ఆలౌట్

భారత్, బంగ్లాదేశ్ రెండో టెస్టు మ్యాచ్ రెండోరోజు ఆట ముగిసింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 314 పరుగులకు ఆలౌట్ కాగా, బంగ్లా 227 పరుగులు చేసిన విషయం తెలిసిందే. దీంతో 87 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది. రెండోరోజు ఆట ముగిసేసరికి బంగ్లా తన రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా ఆరు ఓవర్లలో ఏడు పరుగులు చేసింది. క్రీజ్‌లో జకీర్ హసన్ (2లి), షాంటో (5లి) ఉన్నారు. అంతకుముందు రిషభ్ పంత్ (93), శ్రేయస్ అయ్యర్ (87) సెంచరీలను మిస్ చేసుకున్నారు.

#### నేటి మ్యాచ్‌లు

ఇండియా x బంగ్లాదేశ్
(టెస్టు మ్యాచ్ 3వ రోజు- ఉ.9.00 నుంచి)

# సామ్ కరన్‌పై రూ.కోట్ల వర్షం ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక రేటు



కొచ్చిలో జరుగుతున్న ఐపీఎల్ 2023 వేలంలో విదేశీ ఆటగాళ్లు భారీ ధరకు అమ్ముడుపోయారు. ముఖ్యంగా ఆల్‌రౌండర్లను దక్కించుకునేందుకు ఫ్రాంఛైజీలు పోటీపడ్డాయి. టీ 20 వరల్డ్ కప్‌లో ఆకట్టుకున్న ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సామ్ కరన్ రూ.18.50 కోట్ల భారీ ధరకు అమ్ముడుపోయాడు. ఈ యువ ఆల్‌రౌండర్‌ను పంజాబ్ కింగ్స్ జట్టు సొంతం చేసుకుంది. దాంతో, ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ధర పలికిన ఆటగాడిగా అతను గుర్తింపు సాధించాడు. ఆ తర్వాతి స్థానంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ ఉన్నాడు. ఇతడిని రూ.17.50 కోట్లకు ముంబై ఇండియన్స్ దక్కించుకుంది. బెన్ స్టోక్స్‌ను రూ.16.25 కోట్లకు చెన్నై సూపర్ కింగ్స్ కొనుగోలు చేసింది. అత్యధిక ధర పలికిన ఈ ముగ్గురు వేలం మొదలైన అరగంటలోనే అమ్ముడు పోవడం విశేషం. పాకిస్థాన్ టూర్‌లో వరుస సెంచరీలతో రాణించిన ఇంగ్లండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ భారీ ధర పలికాడు. అతడిని రూ. 13.25 కోట్లకు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు సొంతం చేసుకుంది. ఐపీఎల్ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంఛైజీ ఒక ఆటగాడిని ఇంత ధరకు కొనగడం ఇదే మొదటి సారి. భారత ఆటగాడు మయాంక్ అగర్వాల్‌ను ఈ ఫ్రాంఛైజీ రూ.8.25 కోట్లకు కొన్నది. భారత ఆటగాళ్లలో అత్యధిక ధర దక్కించుకున్నఆటగాడిగా మయాంక్ నిలిచాడు. వెస్టిండీస్ ఆల్‌రౌండర్ జేసన్ హెూల్డర్ రూ.7.25 కోట్లు పలికాడు. ఇతడిని రాజస్థాన్ రాయల్స్ కొనుగోలు చేసింది. న్యూజిలాండ్ క్రికెటర్ కేన్ విలియమ్సన్ కనీస ధరకే అమ్ముడుపోయాడు. డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటన్స్ అతడిని రూ.2 కోట్లకు దక్కించుకుంది.

సినీ, రాజకీయ రంగాలలో తనదైన శైలిలో ప్రజ్ఞాపాటవాలతో ప్రజలని మెప్పించిన కైకాల సత్యనారాయణ మరణం తెలుగుజాతికే తీరని లోటు. కైకాల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి.

- కె అచ్చెన్నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు






# టిడిపి కార్యాలయంలో కైకాలకు నివాళి

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ప్రముఖ సినీ నటులు, మచిలీపట్నం పార్లమెంట్ మాజీ సభ్యులు కైకాల సత్యనారాయణ అకాల మృతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర బాబు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, ఎన్ఆర్ఐ టిడిపి కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్, టిడిపి జాతీయ కార్యాలయ ఆహ్వాన కమిటీ సభ్యులు హాసన్ భాష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ కైకాల అజాత శత్రువుగా గుర్తింపు పొందారని చెప్పారు. కైకాల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. కైకాల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.





## పోలీస్ అసోసియేషన్‌పై వర్ల ఆగ్రహం

పల్నాడు జిల్లా పోలీస్ అసోసియేషన్ వారు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తీవ్రంగా ఖండించారు. వర్ల శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ అసోసియేషన్ వ్యవహార శైలిపై విరుచుకుపడ్డారు. మాచర్లలో 16వ తారీఖున తెదేపా చేపట్టిన ఇదేం ఖర్మ కార్యక్రమం పోలీసులకు ముందస్తుగా తెలియదని చెప్పడం చాలా అన్యాయమన్నారు. రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో, ప్రతీ పట్టణంలో ఇదే ఖర్మ కార్యక్రమం జరుగుతున్న విషయం రాష్ట్ర పోలీసులందరికీ తెలుసనీ. మాచర్లలో ఇదేం ఖర్మ కార్యక్రమం ఉందనే పోలీసులు పట్టణంలో కార్డాన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు. తెలుగుదేశం ఇదేం ఖర్మ కార్యక్రమానికి ముందే అధికారపార్టీ చల్లా మోహన్ రావు పట్టా కత్తితో స్వైరవిహారం చేస్తే మీ పోలీసులు అతన్ని ఎందుకు కంట్రోల్ చేయలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, ప్రభుత్వం స్పందించి ఎస్పీ రవిశంకర్ రెడ్డిని సస్పెండ్ చేయాలని, దీని తెర వెనుక కథ నడిపిస్తున్న ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ సీతారామాంజనేయులను బదిలీ చేయాలని వర్ల డిమాండ్ చేశారు. సంఘటన జరిగి వారం రోజులైనా దాడి చేసినా అరెస్టు చేయకపోవడం ఎస్పీ పక్షపాత ధోరణికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## సంక్షిప్తం

### సంతాపం

ప్రముఖ సినీ నటుడు కైకాల సత్యనారాయణ మృతిపట్ల మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. కైకాల కుటుంబ సభ్యులకు కంభంపాటి సానుభూతి తెలిపారు.

### అరెస్ట్

మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్యేలు జీవి ఆంజనేయులు, కొమ్మాలపాటి శ్రీధర్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. పొందుగల వద్ద వారిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు

### వాయిదా

కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశం జనవరి 11వతేదీకి వాయిదా పడింది. జనవరి 5,6 తేదీలలో భోపాల్‌లో వాటర్ విజన్ - 2047 భేటీ దృష్ట్యా సమావేశాని వాయిదా వేశారు. ఈ నెల 26వరకూ అజెండా పంపాలని కోరారు.

### ఉద్రిక్తత

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల టిడిపి కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. టిడిపి మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును బయటకు రాకుండా పోలీసులు పార్టీ కార్యాలయంలోనే నిర్బంధించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. టిడిపి నాయకులను మాచర్ల వెళ్ళకుండా పోలీసులు నిరోధించారు.



LISTEN

సినీ నటుడు కైకాల సత్యనారాయ చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, నిమ్మకాయల చినరాజప్ప, కొండ్రు మోరళీమోహన్

### తీరని లోటు

## కైకాల మరణం సినీరంగానికి తీరని లోటు: బాలకృష్ణ



ఆహార్యం, అభినయం, ఆంగికాలతో అశేష అభిమానులను సంపాదించుకున్న కైకాల సత్యనారాయణ మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. ఎన్‌టిఆర్ వంటి మహానుభావుడితో కలిసి సాంఘిక, పౌరాణిక, జానపద చిత్రాలలో కైకాల అభినయం మరువలేమన్నారు. తెలుగు సినీ వినీలాకాశం ఒక్క గొప్ప ధృవతారను కోల్పోయిందన్నారు.

### కుట్ర

## వృద్ధాప్య పింఛన్ల రద్దుకు వైసిపి ప్రభుత్వం కుట్ర

పట్టణాల్లో పేద వృద్ధులకు అనాదిగా గత ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న వృద్ధాప్య పింఛన్లు తొలగించేందుకు వైసిపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, పింఛన్ల పంపిణీ శాతాన్ని తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేసిందని, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం హామీల అమలు 90% అని ప్రచారం చేసుకుంటూనే పదకాల లబ్ధికి అర్థం పర్థంలేని మెలికలు పెడుతూ పేదలను అందుకు దూరం చేస్తుందన్నారు.

చైతన్యరథం

> ఉత్తరాంధ్రలో వ్యవసాయం, ఉపాధిని నాశనం చేశారు. ఈ ప్రాంతంలో ధాన్యం కొనే పరిస్థితి లేదు. ధాన్యం కొనడం లేదు గానీ, మోటార్లకు మీటర్ల పెడుతున్నారు. జగన్ బీసీలకు పదవులు ఇవ్వడు. అయితే వారి ఓట్లు మాత్రం కావాలి.






# గీతకార్మికులకు 20శాతం మద్యం దుకాణాలు

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం కల్లుగీత కార్మికులకు 20 శాతం ప్రభుత్వ మద్యం దుకాణాలను కేటాయించనున్నట్లు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వెల్లడించారు. రాజాంలో శుక్రవారం జరిగిన బీసీవర్గాల ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ టీడీపీ హయాంలో కల్లుగీత కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు జరిపినట్లు వివరించారు. టీడీపీ, బీసీల ఆర్థిక స్థితిగతుల్లో మార్పులు తీసుకువచ్చేందుకు కంకణబద్ధమై వున్నదని చంద్రబాబు చెప్పారు. బీసీలలో వంశపారంపర్యంగా కులవృత్తులు, చేతివృత్తులు వున్నందున వారికోసం ప్రత్యేకంగా పథకాలు అమలు జరిపి ఆర్థికంగా చేయూతనిచ్చామన్నారు.





## బీసీల అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళిక: చంద్రబాబు

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సాధికారిక కమిటీ ద్వారా బీసీల అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేయనున్నట్లు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీని, తనను నాలుగు దశాబ్దాలుగా ఆదరిస్తూ వస్తున్న బీసీలకు న్యాయం చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రలోని రాజాంలో శు క్రవారం జరిగిన బీసీ వర్గాల్ ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీవర్గాలనుద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ బీసీవర్గాలపై జగన్ కక్ష సాధిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నో దారుణాలు చేస్తున్న వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలిపేయాలని పిలుపునిచ్చారు. చైనా లో మావో తీరుపై ఆగ్రహించిన ప్రజలు ఆయన విగ్రహాలను తొలగించారని చంద్రబాబు చెప్పారు. అదేవిధంగా జగన్ చేసే తప్పుడు పనులకు రాష్ట్రంనుంచి పూర్తిగా తరిమేయటం ఖాయమని ఆయన పేర్కొన్నారు. బీసీల జీవితాన్ని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు , తర్వాత అన్న కోణంలో చూడాలని ఆయన కోరారు. టీడీపీతోనే బీసీ వర్గాలలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. జనాభాలో 50 శాతంకు పైగా వున్న బీసీలను పైకి తీసుకురావాలని టీడీ ఎన్నో ప్రణాళికలు రూపొందించి, అమలు జరిపిందన్నారు. ఎన్టీఆర్ హయాంలోనే బీసీ కమిషన్ ఏర్పాటయిందని చంద్రబాబు గుర్తుచేశారు.

### సంక్షిప్తం

**సబ్సిడీ**

సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులకు పెట్రోలు, డీజిలు సబ్సిడీ ఇచ్చి టీడీపీ ఆదుకున్నదని చంద్రబాబు చెప్పారు. వేట విరామంలో ఆ కుటుంబాలకు సరుకులు అందజేసినట్లు చెప్పారు.

**వేధింపులు**

విశ్వబ్రాహ్మణుల పరిస్తితి మరింత దారుణంగా వుందని చంద్రబాబు చెప్పారు. రికవరీల పేరుతో తప్పుడు కేసులు పెట్టి వేధించేవారన్నారు. వారికి వేధింపులు లేకుండా చేసినట్లు తెలిపారు.

**కమిటీలు**

బీసీలలో అన్ని వృత్తులవారూ ఆర్థికంగా దెబ్బతిన్నారు. బీసీలలో 140 కులాలు వున్నాయి. వారందరినీ ఆదుకునేందుకు 54 సాధికారిక కమిటీలు వేసినట్లు చంద్రబాబు నాయుడు తెలిపారు.

### ఆగ్రహం

సాయిరెడ్డి, సుబ్బారెడ్డి లపెత్తనం ఏమిటి? ఇక్కడ రాజకీయం చేయటానికి మీరెవరు అని మంత్రి బొత్స సత్యనారాయణ ఎందుకు అడుగలేకపో తున్నారు. బొత్స ఎందుకు ఊడిగం చేస్తున్నాడు? మంత్రిగా వున్న అధర్మాన ఏం చేస్తున్నాడు? పెద్దిరెడ్డి, అయోధ్య రామిరెడ్డి, సజ్జల వంటి వారిని పెట్టుకొని మమ్మల్ని ప్రశ్నిస్తారా? అని చంద్రబాబు ఆగ్రహించారు.





LISTEN

రాజాంలో శుక్రవారం జరిగిన బీసీ వర్గాల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు.

తిరని లోటు

## అక్రమ కేసులతో ఏం సాధించారు: చంద్రబాబు



టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టిన జగన్ ఏం సాధించారని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, కూన రవికుమార్ లపై అక్రమంగా కేసులు పెట్టారని చంద్రబాబు చెప్పారు. కళా వెంకటరావు, అయ్యన్నపాత్రుడు, గౌతు శిరీష వంటివారిని వదల్లేదని ఆయన ధ్వజమెత్తారు. 72 యేళ్ళ వయస్సున్న అయనపై అత్యాచార యత్నం కేసు పెట్టడం దేనికి సంకేతమన్నారు.

పంపిణీ

## తుప్పుపడుతున్న ఆదరణ పరికరాలు చంద్రబాబు

ఆదరణ పథకంలో భాగంగా బీసీవర్గాలకు పంపిణీ చేసేందుకు తెచ్చిన రూ.300 కోట్ల పరికరాలు తుప్పుపట్టిపోతున్నాయని టీడీపీ అధినేత చంద్రబబౌ చెప్పారు. వాటిని చేతివృత్తుల వారికి ఎందుకు పంపిణీ చేయటం లేదని ఆయన ప్రశ్నించారు. పేదలకోసం రూపొందించిన ఆదరణ పథకం వారికి జీవనోపాధిగా నిలిచిందన్నారు. ఆదరణ పరికరాల తరహాలో ఈ ప్రభుత్వం సైతం తుప్పుపట్టడం ఖాయమన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



# అదే జనహోరు

- రహదారులన్నీ పసుపుమయం
- కూడళ్లలో ఇసుకేస్తే రాలనంతగా జనం
- పార్టీ ఆవిర్భావం తర్వాత కనీవినీ ఎరుగని స్పందన
- ప్రతి గ్రామంలోనూ చంద్రబాబు ప్రసంగం

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటనకు రెండోరోజు అదే స్పందన లభించింది. ప్రాంతం ఏదైనా. సమయం ఏదైనా జనహోరు అంతకంతకూ అధికమవుతోంది. పార్టీ ఆవిర్భావం నుంచీ మున్నెన్నడూ లేనంత భారీగా స్పందన లభిస్తుండటం ఆ పార్టీ శ్రేణులను ఆశ్చర్యపరుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడగలిగే సామర్థ్యం ఒక్క చంద్రబాబుకే ఉన్నదన్న భావన ప్రతిఒక్కరిలోనూ వ్యక్తమవుతోంది. ప్రధానంగా మహిళలు దారిపొడవునా మేడలు, మిద్దెలపై నుంచి చంద్రబాబుపై పూలవర్షం కురిపించారు. పలుచోట్ల ఆనందంతో నృత్యం చేశారు. రాజాం నుంచి బొబ్బిలి చేరుకునే వరకూ మార్గమంతా పసుపుమయం అయింది. రహదారులు. కూడలి ప్రాంతాలు ఇసుకేస్తే రాలనంతగా క్రిక్కిరిసిపోయయి. చంద్రబాబును చూసేందుకు పరిసర ప్రాంతాల నుంచి సైతం జనం భారీగా తరలివచ్చారు. దారి పొడవునా ప్రతి గ్రామంలోనూ చంద్రబాబు తాను ప్రయాణిస్తున్న వాహనం నుంచే కొద్దిసేపు ప్రసంగించారు.








ఉత్తరాంధ్రలో వైసీపీ నాయకుల నిర్వాకం కారణంగా వ్యాపారాలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయిందని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే వ్యాపారస్తులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితి కల్పిస్తామని హామీ ఇచ్చారు. బొబ్బిలిలో షాడో ఎమ్మెల్యే అరాచకాలు శ్రుతి మించుతున్నాయని ఆరోపించారు.



# విరామం లేని పర్యటన

రాజాంలో శుక్రవారం ఉదయం నుంచి చంద్రబాబు రాత్రి బొబ్బిలి చేరుకునే వరకు నిర్విరామంగా కార్యక్రమాలలో పాల్గొన్నారు. రాజాంలో బిసి వర్గాల ఆత్మీయ సమ్మేళనంలో తొలుత చంద్రబాబు పాల్గొన్నారు. మార్గ మధ్యంలో చెరకు రైతులు, బెల్లం తయారీ దారులతో ముచ్చటించారు. దారి పొడవునా ప్రతి ఒక్కరి యోగ క్షేమాలు కనుక్కుంటూ ముందుకు సాగారు. రైతులు, మహిళలతో మాట్లాడారు. చంద్రబాబు ఏ ప్రాంతానికి వెళ్లినా జనం వెల్లువలా వస్తుండటంతో పర్యటన నిర్ణీత సమయం కంటే ఆలస్యంగా కొనసాగింది.



# అనుబంధం

చైతన్యరథం
https://www.telugudesam.org/



మాచర్లలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోంది. గురజాలలో ఇవాళ మా సమావేశానికి కూడా వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. వైసీపీ నేతలు అక్కడ ఇష్టారాజ్యంగా తిరుగుతున్నారు. - నక్కా ఆనందబాబు



LISTEN

కర్నూలు జిల్లా కౌతాళం మండలం హాల్వి స్కూల్ నాడు-నేడు పనుల్లో నిర్లక్ష్యంతో గోడకూలి ఎనిమిది మంది పిల్లలు, టీచర్ సుజాతకి తీవ్రగాయాలయ్యాయి

పర్యటన

## అరటి పళ్లు పంచిన చంద్రబాబు

తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. బొబ్బిలి నియోజకవర్గం రేజర్ గ్రామంలో అరటిపళ్ళు అమ్ముతున్న వ్యక్తి ఆయనకి రోడ్డుపై కనబడ్డారు. ఆయన దగ్గర ఆగిన చంద్రబాబు రూ. 2000 ఇచ్చి, ఆ అరటి పళ్ళు కొని అక్కడ ఉన్న ప్రజలకు పంచారు. ఆయన ఆప్యాయంగా పంచుతుండగా, మహిళలు, పిల్లలు, పెద్దలు చుట్టూ గుమిగూడి సంతోషంగా ఆయన చేతుల్లో నుంచి అరటి పళ్లు తీసుకున్నారు.



రోడ్ షోలు

ఆదరణ

## ఉత్తరాంధ్రలో పసుపు ప్రభంజనం

ఉత్తరాంధ్రలో పసుపు ప్రభంజనం కొనసాగుతుందని రఘురామ కృష్ణంరాజు అన్నారు. రాజాం వంటి చిన్న పట్టణంలో చంద్రబాబు నాయుడు నిర్వహించిన రోడ్ షోకు అశేష జనవాహిని హాజరయ్యారని తెలిపారు. ఉత్తరాంధ్రలో మరో రెండు రోజులు ఈ పసుపు తుఫాను కొనసాగనుందన్నారు. విశాఖలో రోడ్ షో నిర్వహిస్తే, జన సునామి వెల్లువెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే ఈసారి చంద్రబాబు నాయుడు పర్యటనలో విశాఖ లేదని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప పర్యటన సందర్భంగా నిర్వహించే సభకు డ్వాక్రా మహిళలు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారని తెలిసిందన్నారు.

కొత్త వేరియంట్ కలవరం

## చుక్కల మందు టీకాకు కేంద్రం ఆమోదం

- భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన రెండు చుక్కల టీకా
- ప్రస్తుతానికి ప్రైవేటు ఆసుపత్రుల్లోనే లభ్యం

కరోనా మహమ్మారి విజృంభణ ధాటికి ప్రస్తుతం చైనా విలవిల్లాడుతోంది. మునుపెన్నడూ లేనంతగా అక్కడ కేసులు వెలుగుచూస్తున్నాయి. ఈ క్రమంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతోన్న నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి కేంద్రం అన్ని చర్యలు చేపడుతోంది. ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు అందాయి. ఈ క్రమంలోనే దేశీయ ఫార్మా సంస్థ భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన రెండు చుక్కల నాసికా టీకాకు ఆమోదం తెలిపినట్లు శుక్రవారం కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ప్రస్తుతం దేశం నిర్వహిస్తున్న టీకా కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నుంచి టీకా అందుబాటులో ఉండనుంది. ప్రస్తుతానికి ప్రైవేటు ఆసుపత్రుల్లోనే లభ్యం కానుంది.



విశేషం

## బాలకృష్ణ, పవన్ కల్యాణ్ భేటీ

నందమూరి బాలకృష్ణ, పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో బాలకృష్ణ, పవన్ సినిమా చిత్రీకరణలు జరుగుతున్నాయి. షూటింగ్ గ్యాప్‌లో కలిసి ఆత్మీయంగా బాలకృష్ణ, పవన్ మాట్లాడుకున్నారు. దాదాపు 20 నిమిషాలపాటు ఏకాంతంగా భేటీ అయ్యారు. సమావేశంలో ఏపీ రాజకీయాలు చర్చకు వచ్చినట్లు సమాచారం. ఈనెల 27న బాలకృష్ణ హోస్ట్ గా ఉన్న షోకు అతిథిగా పవన్ రానున్నారు.

# ప్రచార యావకి కావేవీ అనర్హమంటున్న జగన్ రెడ్డి

వైసిపి ప్రభుత్వంలో పేర్లు పెట్టుకునే పిచ్చి, ఏ స్థాయికి వెళ్లిందంటే చివరకు స్కూలు పిల్లలకి ఇచ్చే కోడి గుడ్ల పైన కూడా వైఎస్సార్ పేరు ముద్రిస్తున్నారు. ప్రజల పన్నులతో గవర్నమెంటు పాఠశాలల విద్యార్థులకు ఇచ్చే గుడ్లను కూడా తమ ప్రచారం కోసం నిస్సిగ్గుగా ఉపయోగించుకుంటున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. ప్రజాధనాన్ని తన ప్రచారం కోసం, తన కుటుంబ ప్రచారం కోసం వినియోగించడం చట్టవిరుద్ధం. రాష్ట్ర ప్రజలు ఈ తీరుని అసహ్యించుకుంటున్నారు. విచ్చలవిడిగా ప్రతి స్కీముకి పేరు పెట్టుకోవటాన్ని గర్హిస్తున్నారు.




LISTEN

టీరాలలో ప్రభుత్వ బడులకు సప్లై చేసిన గుడ్లపై వైఎస్ఆర్ పేరు